




జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, ఏప్రిల్ 4, 2026 పేజీలు:6


### రైతు భరోసా రెండో విడత నిధుల జమ

# షెడ్యూల్ ఖరారు

**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



కొల్లాపూర్ ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది రైతు భరోసా రెండో విడత నిధుల జమ పైన స్పష్టత ఇచ్చింది మూడు విడతల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలి విడత నిధులను విడుదల చేసింది.కాగా రెండో విడత నిధులు ఏ కేటగిరీలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందో స్పష్టం చేసింది దీంతో రైతు భరోసా నిధుల కోసం వేచి చూస్తున్న రైతులకు రిలీఫ్ దక్కనుంది.రైతులకు తెలంగాణ ప్రభుత్వం



## ఓటర్ల మ్యాపింగ్

# వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ప్రత్యేక సమగ్ర సవరణపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష
- బూత్ స్థాయి ఏర్పాట్లపై ఆదేశాలు



## గురులోక్ మాసంధ్ ప్రభు (బావోజీ)ని దర్శించుకున్న కలెక్టర్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ అధికారి/ఆర్డీవో రామచందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ కు గౌరవ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం గురు లోక్ మాసంద్ ప్రభును, పక్కనే ఉన్న కాళీకా దేవి మాత ను కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్ ను ఆర్డీవో ను సన్మానించారు.

## గ్రామ ప్రజల భద్రతకు

# సీసీ కెమెరాలు కీలకం

గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రశంసలు ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి



**కల్వకుర్తి,ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజల సురక్షిత భద్రతకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలంలోని తాండ్రా గ్రామంలో

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్

# నమోదు

- బాధితులకు పోలీసుల కొత్త సౌకర్యం
- స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సేవలు
- జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు సౌలభ్యం కల్పించే దిశగా తెలంగాణ పోలీస్ “ఇంటి వద్ద ఎఫ్ఐఆర్ నమోదు” విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి నివాసం వద్దే ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు



# ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, బూత్ స్థాయి అధికారులు త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు తగిన శిక్షణ అందించడంతో పాటు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు రాజకీయ పార్టీలకు అవసరమైన శిక్షణ మెటీరియల్ అందజేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల పోస్టులు ఖాళీగా ఉండకుండా వెంటనే భర్తీ చేయాలని, ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే తక్షణమే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రెండో విడత నిధుల జమ

# షెడ్యూల్ ఖరారు

మరీ కీలక అప్డేట్ ఇచ్చింది రైతు భరోసా పథకంలో భాగంగా రెండో విడత నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

సీఎం రేవంత్ తాజాగా రైతుల భరోసా నిధుల పైన సమీక్ష చేసారు రైతులకు ఇచ్చిన హామీ విధంగా నిధులు జమ చేయాలని నిర్దేశించారు అందులో భాగంగా ఆర్థిక శాఖ రూ.2,650 కోట్లను సమీకరించే పనిలో పడింది. ప్రభుత్వ ఖర్చులు ఇతర చెల్లింపులతో పాటుగా రైతులకు భరోసా కింద అవసరమైన నిధులు అందించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసారు రెండో విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు ముఖ్యంగా సుమారు 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు ఈ దఫాలో ప్రయోజనం పొందనున్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.

రెండో విడతలో నిధులు దక్కేది వీరికే

కాగా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో ఇప్పటికే 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లను మార్చి 22న జమ చేశారు. దీంతో వ్యవసాయ పనులకు కొంత ఆర్థిక ఊరట లభించింది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించింది అయితే ప్రతి



సీజన్‌కు ఎకరాకు రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకం అమలుకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో డబ్బులు విడుదల చేస్తోంది ఇప్పుడు రెండో విడత నిధుల పైన స్పష్టత రావటంతో పెద్ద సంఖ్య లో రైతులకు ప్రయోజనం దక్కనుంది.

## గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం

గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి,తన సొంత నిధులు 12 లక్షల,50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను, గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగాఉంటాయన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు.

గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని అన్నారు.

గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షితంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని, ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

గ్రామ సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంకట గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, ఇ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, సాయి రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



## గురులోక్ మాసంధ్ ప్రభు (బావోజీ)ని దర్శించుకున్న కలెక్టర్

కాగా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు జాతర ఉత్సవాలు ముగుస్తాయనీ, అధికారులంతా జాతర ముగిసే వరకు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే భక్తులందరూ తిరిగి వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలను సజావుగా కొనసాగించాలని, జాతర ముగిసే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీఆర్ వో రషీద్, తహశీల్దార్ జయరాములు, మద్దూరు, కొత్తపల్లి ఎంపీడీవోలు, సీఐ సైదులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే, పోలీసులు వెంటనే వారి వద్దకు చేరుకుని ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు. ఫిర్యాదుదారు స్వయంగా రాయలేని పరిస్థితుల్లో పోలీసులే వారి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకుంటారని, అదే సమయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రతిని అక్కడే అందజేస్తారని వివరించారు. మహిళలు, పిల్లలకు సంబంధించిన కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపుతారని, అవసరమైతే ఇంటర్‌ప్రెటర్ లేదా ప్రత్యేక ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారని తెలిపారు. సంఘటన స్థలాన్ని రక్షించడం, సాక్ష్యాలను సేకరించడం వంటి చర్యలు వెంటనే చేపడతారని చెప్పారు. ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ఆలస్యం తగ్గడంతో పాటు, బాధితులపై ఉండే భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## 5ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తినిపించాలి....



కల్వకుర్తి, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):
5ఏండ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు,పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు,గర్భిణీ స్త్రీలు,చిన్నారులు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఏఎన్ఎం,ఆశావర్కర్,లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల నిర్మాణం పేరిట దగా.?

**- కాంగ్రెస్ నాయకుడి ఆరోపణలు**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ) మైనార్టీ గురుకుల నిర్మాణం పేరిట అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకుడు యాదయ్య ఆరోపించారు. శనివారం వీరన్నపేట సమీపంలోని స్థలాన్ని పరిశీలించిన ఆయన, దాదాపు 4 ఎకరాల్లో 10 కోట్లతో చేపట్టిన నిర్మాణాన్ని పక్కనపెట్టి, ఇతర భవనాల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఇలా చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణాన్ని పూర్తి చేసి మైనార్టీ విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే నివేదిక సమర్పించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ చెక్కులు





## -బాధితులకు అందజేసిన సోమనాద్రి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 04:**
సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు.
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు అర్హులైనటువంటి వారికి కురువ సుజాత కి 39,500/-రూపాయలు.రహీమ్ పాషాకి 60,000/-రూపాయలు.బి.రమేష్ నాయుడు కి 9500/-రూపాయలు.తెలుగు గణేష్ కి 34000/- సహాయం నిమిత్తం అర్హులు అయిన లబ్ధిదారులకు వచ్చిన చెక్కును అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మాజీ జెడ్పిటిసి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొమనాద్రి పోతురాజు చెక్కులను శనివారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాశపోగు బీచుపల్లి,జి. వెంకటేశ్వరులు,టీ. నారాయణ,సిరాజ్ మిరాజ్ ,కె.బలరాముడు,కమ్మరి కృష్ణయ్య,గొల్ల పెద్ద బండ్లయ్య కె.చిన్న వీరన్న,నాయకి రాజు,జకీర్ పాషా కె.కొండన్న,బి.మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారాస నాయకుల ముందస్తు అరెస్ట్



**చిన్నంబావి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)**
అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను అణచివేయాలనే ఉద్దేశంతో చిన్నంబావి మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. మండల కేంద్రంలో ఉదయం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టకుండా అడ్డుకోవడానికే ఈ అరెస్టులు చేపట్టినట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతిపక్ష స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిని ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి . చంద్రశేఖర్ రావు హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనుకబడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి అణచివేత చర్యలకు భయపడబోమని, బీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వడ్డే మాన్ రామకృష్ణ, ఆనంద్ యాదవ్‌లను చిన్నంబావి మండల హెడ్ కానిస్టేబుల్ జీవన్ అదుపులోకి తీసుకున్నారు.

# మండలంలో ముగిసిన బిజెపి ప్రతిక్షణ మహా బ్యాన్ శిక్షణ తరగతులు

**గండిడ్, ఏప్రిల్ 4(ప్రజా జ్యోతి):**
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్‌లో భాగంగా గండేడ్ మండల కేంద్రంలోని విశ్వ భారతి కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి బిజెపి శిక్షణ తరగతులు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు కే. విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఉత్సవ వాతావరణంలో కార్యకర్తలు పాల్గొన్నారు.
రెండో రోజు శిక్షణలో భాగంగా కార్యక్రమాన్ని ఐదు సెషన్లుగా విభజించి, ప్రముఖ శిక్షకులు కార్యకర్తలకు బోధనలు అందించారు. శిక్షణ అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “దేశం ముందు -- కుటుంబం తర్వాత” అనే సిద్ధాంతంతో ముందుకు సాగే పార్టీ బిజెపి అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసంతో, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఎల్లప్పుడూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజం, దేశం పట్ల విధేయతతో పనిచేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి గుర్తింపు పొందిందని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ కరణం ప్రహ్లాదరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు



సదానంద రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఏవి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఓబిసి మోర్చా) డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శులు రాజు, మల్కయ్య, సర్పంచ్ హేమలత, పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, వెంకటేష్, కోశాధికారి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షులు రాజేశ్వరి, బీజేవైఎం అధ్యక్షులు యాదగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డి. రాములు, ఓబిసి మోర్చా అధ్యక్షుడు రఘు, కిసాన్ మోర్చా నాయకులు కృష్ణారెడ్డి, నరేష్, నవీన్ తదితరులు, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ స్కూటీ అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి**
కొల్లాపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న పదో వార్డు కాలనీ వాసి రమేష్ కరెంటు డిపార్ట్మెంటులో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహించేవారు, శనివారం రోజు రమేష్ వారి బంధువు దివ్య ఇద్దరు కలిసి ఓపెన్ డిగ్రీ ప్రాక్టికల్ ఎగ్జామ్ రాయడానికి వనపర్తి సెంటర్ వెళ్లారు. ఎగ్జామ్ రాసి తిరిగి వస్తుండగా పానగల్లు మండలం కేతపల్లి తెర్లాపల్లె తండా గ్రామ మధ్యలో స్కూటీ పై కాలు స్లిప్పయి స్కూటీ కింద పడిపోయారు, అక్కడి స్థానికులు చూసి 108కు సమాచారం ఇవ్వగా వనపర్తి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు ట్రీట్మెంట్ అందించి కాలుకు తీవ్ర గాయం అయినందువలన కాలుకు రాడ్డు వేయాలి అని డాక్టర్లు వివరించారు.



# చెత్త తొలగించకపోతే నిరాహార దీక్ష

## 21వ,వార్డు కౌన్సిలర్ హెచ్చరిక



**గద్వాల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):**
పట్టణంలోని 21వ, వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ చెత్త సమస్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వార్డు పరిధిలోని ఈదమ్మ గుడి,పశువుల ఆసుపత్రి సమీపంలో భారీగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని ఆయన తెలిపారు.ఈ కారణంగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు తరచూ సంచరించే ప్రధాన రహదారిలోనే ఈ పరిస్థితి ఉండటం బాధాకరమని వారు పేర్కొన్నారు.చెత్త కారణంగా రహదారిలో వెళ్లే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని,లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిరాహార దీక్ష చేపడతానని కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా సంబంధిత శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**వడ్డేపల్లి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):**
వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్‌కు చెందిన శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన జీవిత భాగస్వామి షబానా పుట్టినరోజు సందర్భంగా శనివారం విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ,సునీతమ్మ కాలనీ,జమ్మలమడుగు రామచంద్ర నగర్ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు చేతిరాత పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లతో కూడిన కిట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా అస్లాం మాట్లాడుతూ,“వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేసుకోకుండా విద్యార్థులు తమ చేతిరాతను మెరుగుపరుచుకోవాలి.మున్సిపాలిటీ పరిధిలో మరింత మంది విద్యార్థులకు చేతిరాత పుస్తకాలు అందించే ప్రయత్నం చేస్తాము”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం,ఒంటరితనముతో విసిగి వ్యక్తి ఆత్మహత్య

వడ్డేపల్లి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన రామస్వామి(40)అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది.సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం అయితే,రామస్వామి మద్యానికి బానిస కావడంతో కుటుంబంలో విభేదాలు ఏర్పడ్డాయి.దాంతో దాదాపు పది సంవత్సరాల క్రితం అతని భార్య పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయింది.గత నాలుగు సంవత్సరాలుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న రామస్వామి ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటరి జీవితం పై విసుగు చింది,ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి క్షేత్రస్థాయి ప్రక్షాళన అవసరం

## – బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలి: శివసేన రెడ్డి పిలుపు



వనపర్తి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి): ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలనీ, ఐక్యతతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో ప్రక్షాళన అవసరమని, ప్రతి నాయకుడు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన పేర్కొన్నారు. గతంలో పనిచేసిన జిల్లా కార్యవర్గంతో పాటు ప్రస్తుతం ఉన్న కమిటీ సభ్యులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇటీవల పూర్తి స్థాయి జిల్లా కమిటీని ప్రకటించిన విషయం తెలిసిందేనని, అందులో భాగంగా మండలాలకు ఇన్చార్జిలను నియమించామని తెలిపారు. ఆయా మండలాల్లో జరుగుతున్న పనితీరుపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. వారం రోజుల్లో మండల, పట్టణ కమిటీలను ప్రకటిస్తామని వెల్లడించారు. అలాగే త్వరలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీని కూడా నియమించనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీలో సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బ్రహ్మచారి, ధనలక్ష్మి తదితరులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

- బీసీ మహాసభ వినతి
- ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు అన్యాక్రాంతానికి గురవుతున్న నేపథ్యంలో వాటి పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ మహాసభ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జాతీయ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలోని పలు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవుతూ నీటి వనరులు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు గ్రామీణ జీవన విధానానికి, వ్యవసాయానికి ప్రాణాధారమని పేర్కొంటూ, వాటి పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమస్యను ముఖ్యంగా పరిగణిస్తూ సానుకూలంగా స్పందించారు. చెరువులు, కుంటల పరిరక్షణపై త్వరలోనే సంబంధిత శాఖల అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌తో సమావేశం నిర్వహించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. అన్యాక్రాంత ప్రాంతాలను గుర్తించి తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాంచంద్రయ్య, నాయకులు ముత్యం స్వామి, కనికే క్రాంతికుమార్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, బాలగోపి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ కలెక్టర్‌కు ఘన సత్కారం





నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా కు శిక్షణ కోసం వచ్చి తిరిగి వెళ్తున్న ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ కు శనివారం సాయిశ్రీశ కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికి పూల మాల, పుష్ప గుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... శిక్షణాకాలంలో ప్రణయ్ కుమార్ చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని కలెక్టర్ కొనియాడారు. ముఖ్యంగా నర్వ యాస్పిరేషన్ బ్లాక్ లో ప్రణయ్ కుమార్ చేపట్టిన కార్యక్రమాలు, కొత్త కొత్త ఆలోచనలతో అధికారులకు చేసిన దిశా నిర్దేశాలు అభినందనీయం అన్నారు. విభిన్న సంస్కృతి సంప్రదాయాలు, భాషలు కలిగిన జిల్లానే కాకుండా సీఎం జిల్లాలో పని చేయడం ప్రణయ్ కు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రణయ్ ఎక్కడ, ఏ స్థాయిలో ఉన్నా... నారాయణ పేటను మరవద్దని కలెక్టర్ తెలిపారు. చివరగా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ... నారాయణ పేట జిల్లాలో శిక్షణ పొందటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బదిలీపై వెళ్ళిన కలెక్టర్ సిక్తా పట్నాయక్, ప్రస్తుత కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ, ఇతర అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ స్టాఫ్, పేషీ స్టాఫ్ అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీధర్, సూపరింటెండెంట్ జయసుధ, డీపీ అర్ వో రషీద్, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,డిటీ అఖిల ప్రసన్న, నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో గుండె బాధితుని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

– చికిత్స పొందుతున్న యువకుడికి ధైర్యం -- కుటుంబానికి భరోసా



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న బాధితుడిని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి శనివారం పరామర్శించారు. పెద్దమందడి మండలం ముందరితండా గ్రామానికి చెందిన వెంకటేష్ గుండె వ్యాధితో బాధపడుతూ ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని హైదరాబాద్‌కు తరలించి అపోలో ఆసుపత్రిలో చేర్పించగా, వైద్యులు అతనికి శస్త్రచికిత్స చేసి స్టంట్ అమర్చినట్లు తెలిపారు. ప్రస్తుతం వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేష్‌ను పరామర్శించి, ధైర్యం చెప్పడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదని, అవసరమైన సహాయం అందించడానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# రాగి వేణుకు ఘన నివాళులు..


## కుటుంబానికి అండగా ఉంటాం: శివసేనారెడ్డి



వనపర్తి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి): జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు రాగి వేణు చిత్రపటానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ, రాగి వేణు సేవలు పార్టీకి అమూల్యమని కొనియాడారు. వారి కుటుంబానికి తాను వ్యక్తిగతంగా, అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఓబీసీ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి, డీసీసీ జనరల్ సెక్రటరీ బ్రహ్మచారి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు గోపాలపేట రమేష్, షేక్ షావలి, గోకం భాస్కర్, ఫోటోగ్రాఫర్ అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వరాల గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత డ్రైవర్ గా పనిచేస్తున్నటువంటి నరసింహ-చంద్రకళ ఆహ్వానం మేరకు వారి కుమార్తె సరిత-ప్రవీణ్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను నిండునూరేళ్ళ సుఖసంతోషాలతో జీవించాలని అరిర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పసి ప్రాణాన్ని చిది మేసిన హంతకులకు కఠినమైన శిక్ష విధించాలి.

## డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లాలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బసిరెడ్డిపల్లి లో నాలుగ సంవత్సరాల తేజశ్రీ అనే చిన్నారిపై కర్కశంగా క్రూరంగా ప్రవర్తించి ఆ పసిపాప ప్రాణాన్ని బలిగొన్న హంతకులను పట్టుబట్టి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఈ జిల్లాలోని అనేక సంఘటనలు చవి చూడక తప్పలేదు. జిల్లా పరిపాలన యంత్రాంగం మెజిస్ట్రేట్ కలెక్టర్ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా భద్రత రక్షణ కల్పించాలివలసలు కరువు కాటకాలతో పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు పయనిస్తున్న తరుణంలో తమ గ్రామాల్లోని పసి పిల్లలను వదిలేసి పనికి బయలు ఎల్లిన తల్లిదండ్రుల కడుపు గోస యావత్ ప్రజానీకానందరిని కుదిపేసింది. పిల్లల భవిష్యత్తుకై తల్లిదండ్రుల తపన ఏటిలో గుగ్గిపాలుగా ఆవేదనను మిగిలించింది. ప్రభుత్వం ఈ సంఘటన పట్ల నిర్లక్ష్యాన్ని వీడి బాధిత కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ భవిష్యత్తులో ఇలాంటి ఊహకందని సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పేసి నారాయణ పేట జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి మల్లేష్ కోరడం జరిగింది.



# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో హెలి ప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. 9 వ తేదీన సోమశిల లో హెలిప్యాడ్ ప్రారంభంఆకాశంలో టూరిస్ట్ లు విహరించేలా హైద్రాబాద్ సోమశిల - శ్రీశైలం హైద్రాబాద్ వరకు హెలికాప్టర్ సేవలు పర్యాటక శాఖ మొదలుపెట్టనుంది. దీనికోసం సోమశిల గ్రామంలో హెలిప్యాడ్ నిర్మాణం కొరకు నేడు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి హెలిప్యాడ్ నిర్మాణ స్థలం పరిశీలన చేసారు. త్వరగా పనులు పూర్తి చేయాలనీ = ఁ దీ ఈఈ శ్రీధర్ని. జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహకు మంత్రి జూపల్లి ఆదేశించారు. 9 వ తేదీన హెలిప్యాడ్ ను ప్రారంభిస్తామని మంత్రి జూపల్లి తెలియజేసారు. కార్యక్రమంలోఆర్ అండ్ బి డీఈ రమాదేవి, ఏ.ఈ. కొల్లాపూర్ తహసీల్దార్, సర్వేయర్. పర్యటక అధికార బృందం తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం: నిరంజన్ రెడ్డి పిలుపు

- గొల్లపల్లి--చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనపై వ్యతిరేక స్వరం
- ప్రజాధనాన్ని లూటీ చేయడానికే కాంగ్రెస్ యత్నం అంటూ ఆరోపణలు





**వనపర్తి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):**
ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కీలకమని, ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గొల్లపల్లి--చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా అఖిలపక్ష పోరాట సమితి చేపడుతున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి హరీష్ రావు రానున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కీలకమని, ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. గొల్లపల్లి--చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను కాంగ్రెస్ నాయకులు ప్రజాధనాన్ని దోచుకునేందుకు ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రైతులు 97 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోందన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు న్యాయం జరిగే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యటనకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం హామీలపై సమాధానం చెప్పాలి: రావుల చంద్రశేఖర్ రెడ్డిమాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు ముందు ఆరు గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు, 420 హామీలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 9వ తేదీన హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ఖండనగజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయ హింసను తక్షణం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

# పిల్లల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**మల్దకల్ ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం కుర్తిరావులచెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ సెల్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ కేర్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్, గ్రామ సర్పంచ్ భగవంతు, డిసిపిఓ నరసింహ, ఎక్సైజ్ ఎస్సై వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారి సురేష్, చైల్డ్ వెల్ఫేర్ విభాగానికి చెందిన ప్రకాష్, ఏఎన్ఎం సుజాత, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్న నూతన కౌన్సిలర్





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట పట్టణం 7 వ వార్డ్ పరిధి లోని గాయత్రి నగర్ కాలనీ లో రోడ్ పై పెరిగిన ముళ్ల పొదలను జీజదీ ద్వారా తీసివేయించిన వార్డ్ కౌన్సిలర్ శ్రీ నాడేపల్లి భరత్ , గెలిచిన వెంటనే ఏడో వార్డు అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్న నూతన కౌన్సిలర్ భరత్, తన వార్డు లో ఎలాంటి అపరిశుభ్రంగా ఉండటానికి గత పాలకులు కారణమని అన్నారు, కాబట్టి ఇక మీదట అభివృద్ధి విషయం పూర్తిగా నిర్లక్ష్యం చేయనని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు,, ఇకపై గాయత్రి నగర్ మరియు బాబా కాలనీ ప్రత్యేక దృష్టి వహిస్తానని ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు నర్సప్ప , నారాయణ రెడ్డి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా రుద్రాభిషేకం, శివపార్వతుల కళ్యాణం



**గండీడ్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**
సాలార్ నగర్ గ్రామంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శివానంద స్వామి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, శివపార్వతుల కళ్యాణం, బొడ్రాయి చుట్టూరా బోనాలు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. గ్రామం అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమానికి అవసరమైన భోజన వసతి, ఆలయ పూజలు మరియు ఇతర నిర్వహణ ఖర్చులను విజయలక్ష్మి చంద్రయ్య గౌడ్ గారు పూర్తిగా భరించడం విశేషం.
ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

